అంబేద్కర్ సేవలు మరువలేనివి..

ఎల్‌బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి.. నివాళులర్పించిన ఎమ్మెల్యేలు

హయత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మూసారాంబాగ్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ తదితరులు

ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేశ్, తదితరులు

ఎల్బీనగర్ , ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ రింగ్ రోడ్డు చౌరస్తా మొదలుకుని దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, గడ్డిఅన్నారం, కొత్తపేట, నాగోలు, లింగోజిగూడ, చంపాపేట, హస్తినాపురం, బీఎన్‌రెడ్డినగర్, హయత్‌నగర్, మన్సూరాబాద్, వనస్థలిపురం డివిజన్ల పరిధిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలువేసి నివాళులర్పించారు.

- లింగోజిగూడ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకుడు పార్శపు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు, భాస్కర్ గంగపుత్ర, తిలక్‌రావు, సందీప్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. చైతన్యపురి చౌరస్తాలో బీజేపీ నాయకుడు పెరికె కృష్ణప్రకాష్ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా , నాయకులు పాల్గొన్నారు.
- మోహన్‌నగర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకుడు జవ్వాజి వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో మోహన్‌నగర్ సంక్షేమ సం ఘం ప్రతినిధులు సత్యనారాయణ, నాలికల నర్సింహ, మల్లేశ్, శ్రీనివాస్, శ్రీధర్, సందీప్ పాల్గొన్నారు. కొత్తపేట యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో..

మన్సూరాబాద్, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ ఆడాల రమేశ్, గౌరవ అధ్యక్షుడు కొంగరి నర్సింహారావు ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేట ర్లు కొప్పుల నర్సింహారెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మా జీ కార్పొరేటర్ విఠల్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ చైర్మన్ జోగురాములు వేర్వేరుగా హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హయత్‌నగర్ డివిజన్‌లో..

హయత్‌నగర్, ఏప్రిల్ 14 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్‌లోని పలుచోట్ల అం బేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుయాష్కీగౌడ్, కళ్లెం సుజాత రెడ్డి, టీడీపీ నాయకుడు మురళీధర్‌రెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

చంపాపేట డివిజన్‌లో ..

చంపాపేట, ఏప్రిల్14 : చంపాపేట చౌరస్తాలోని ఉమ్మడి విగ్రహాల వద్ద బైగళ్ల రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, టూరిజం డెవలప్‌మెం ట్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుం కోజు కృష్ణమాచారి, చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, పలు పార్టీల నాయకులు ము ద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌లు వేర్వేరుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి, నాయకులు గోగిరెడ్డి అంజిరెడ్డి, మధుసాగర్, వింజమూరి రాఘవాచారి, మేక సురేందర్‌రెడ్డి, చేగోని మల్లేశ్‌గౌడ్, ఉమామహేశ్వర్, చీర తిరుమలేశ్, గౌరిదేవి రాజు పాల్గొన్నారు.

- వనస్థలిపురం, ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతిని వనస్థలిపురం, హస్తినాపురం, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లలో ఘనంగా నిర్వహించారు. హస్తినాపురం సెంట్ర ల్, సాహెబ్‌నగర్, సుభాష్ చంద్రబోస్ కాలనీల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు, ప్రజలు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మహేశ్వరం నియోజకవర్గంలో..

బడంగ్‌పేట, ఏప్రిల్14: రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా మహనీయుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కార్పొరేటర్లు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకా రమే మహిళలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు.

- జిల్లెలగూడలో కార్పొరేటర్ గజ్జల రాంచందర్, యంగల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, బడంగ్‌పేట మేయర్ చిగిరితం పారిజాత నర్సింహారెడ్డి, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.
- బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక హిల్స్ కాలనీలో ప్రొఫెసర్ రమేశ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, రాజు, శ్రీను, వెంకటేశ్, మహేశ్, చందర్, జల్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.
- మీర్‌పేటలో బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసిరి బాబు, రాజలింగం, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.
- తుక్కుగూడ, జల్‌పల్లి, బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌ల పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

మలక్‌పేట నియోజకవర్గంలో..

సైదాబాద్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఆదివారం మలక్‌పేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని సైదాబాద్, అక్బర్‌బాగ్, మూసారాంబాగ్, పాతమలక్‌పేట, అజంపురా, చావునీ, యాకుత్‌పురా నియోజకవర్గంలోని ఐఎస్ సదన్, కుర్మగూడ, సంతోష్‌నగర్ డివిజన్ల పరిధిలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. బీఆర్‌ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూమేశ్వర్, బీఆర్‌ఎస్ సైదాబాద్ డివిజన్‌అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

కందుకూరు. ఏప్రిల్ 14 : కందుకూరు మండలంలో అంబేద్కర్ జయంతి ని నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ టీఎస్ జిల్లా నాయకులు కంద పెద్ద నర్సింహ, ఎంపీటీసీ సురేశ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళుల ర్పించారు. ఆకులమైలారం. దాసర్లపల్లి గ్రామాల్లో ఆ గ్రామాల మాజీ సర్పంచ్‌లు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలో..

మలక్‌పేట, ఏప్రిల్ 14: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలో దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకుడు, దళిత, గిరిజన సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బట్టు దాసురావు, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుబ్బాక యాదయ్య, బీఆర్‌ఎస్ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి, రఘునంద న్‌రెడ్డి, మాదిగ రాజకీయ పోరాటసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టుపాక ప్రభాకర్, ఎన్‌హెచ్‌ఆర్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు డీఆర్‌బీ నాగరాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్, కిసాన్ మోర్చా భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి, భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి దంపతులు మూసారాంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహేష్‌కు మార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హాజరయ్యారు. పాత మలక్‌పేట డివిజన్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌వద్ద అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ బాబురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బీఆర్‌ఎస్ గ్రేటర్ అడ్‌హక్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు బాబు సుదర్శన్, నక్క అమరేందర్‌గౌడ్, రాజశేఖరెడ్డి అంబేద్కర్ విగ్రహానికినివాళులర్పించారు.

- చాదర్‌ఘాట్, ఏప్రిల్ 14: ఆజంపురా డివిజన్, కమల్‌నగర్‌లో రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ మొహియుద్దీన్ అబ్రా, అలీం, తదితరులు పాల్గొన్నారు.


బాలాపూర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , చిత్రంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి

చంపాపేట దళితవాడలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నేతలు

ఆకట్టుకున్న 'భక్తపోతన' ఏకపాత్రాభినయం

కార్యక్రమంలో పాల్గొన్న కళాభారతి, సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ప్రతినిధులు

హయత్‌నగర్, ఏప్రిల్ 14 : వసంత నవరాత్రుల సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ కాలనీలో శ్రీపంచ ముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో కళాభారతి, సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'భక్తపోతన' ఏకపాత్రాభినయం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. తంగిరాల అరుణ్ కుమార్ ప్రదర్శన నిర్వహించగా.. వేణుగోపాలచారి సంగీత సహకారం , ఫణిచంద్ర, బ్రహ్మాణి, చిన్మయి, తేజస్వి, పర్ణిక, అహిరూప్ పలు భక్తిగీతాలు అలపించారు. ఈ కార్యక్రమంలో కళాభారతి కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు, రఘురామ య్య, బి.ప్రసన్నాంజనేయులు, వై.శివరామప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యులు సీహెచ్ హరిప్రసాదరావు, సత్యారెడ్డి, వై.రామకృష్ణ, మాధవరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్.నరసింహారావు, నరసింహారావు, టి.యాదగిరిరావు, వి.వేణుధర శాస్త్రి, బాబురావు, లక్ష్మీవీరన్న, లక్ష్మీబాయి, రమ, హనుమంతరావు, శివాజీకుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం కృషి : ఎమ్మెల్యే

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 14: మలక్‌పేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆదివారం ఆజంపురా డివిజన్‌లోని ఫర్హత్‌నగర్ డీలక్స్ మెడికల్ హాల్, దర్గా సాబేరియా, చిన్న కా ఖేత్, గౌసియా మసీదు, తదితర బస్తీలలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి పాదయాత్ర నిర్వహించారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..కుల, మతాలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం ఎంఐఎం పార్టీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్, మొహియుద్దీన్ అబ్రార్, అలీం పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

మన్సూరాబాద్, ఏప్రిల్ 14: నిరుపేద కటుంబంలో జరుగుతున్న ఓ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చింది. సికింద్రాబాద్, సూరారం, ఖుషీకాలనీకి చెందిన రత్నప్రభ, చంద్రశేఖర్ దంపతుల కుమార్తె విష్ణుపల్లవి వివాహం ఇటీవల నిశ్చయమైంది. సదరు కుటుంబం ఆర్థిక పరిస్థితిపై కొందరు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నాగోల్, కోఆపరేటివ్ బ్యాంకు కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుస్తె, మట్టెలు, చీర, గాజులను పెళ్లి కూతురు పల్లవికి అందజేశారు. శ్రీధర్, పల్లవి, జైదామోదరం, దాసు, నరేశ్, రాకేశ్, బాలరాజు, శివకుమార్, నాగమణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత..



కందుకూరు. ఏప్రిల్ 14 : కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్‌ను అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేక విద్యార్థులు ఉక్కుపోతకు అవస్థలు పడుతున్నారని గుర్తించిన గ్రామ బీజేపీ అధ్యక్షుడు తాళ్ల నరేందర్ ముదిరాజ్ తన వంతు సహాయంగా ఆదివారం అంగన్‌వాడీ టీచరు తల్లోజు సరస్వతికి ఫ్యాన్‌ను అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం అర్చన, ఆశ వర్కర్ చీమల అనీత, వెంకటేశ్‌గౌడ్, మర్రి శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి బుద్ధి చెప్పాలి

కందుకూరు. ఏప్రిల్ 14 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తెలిపారు. కందుకూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ..10సంవత్సరాల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని చెప్పారు. తిరిగి అధికారంలోకి రావడానికి చూస్తుందని.. ఓటుతో బుద్ధి చెప్పాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అఫ్జల్ బేగ్, క్రిష్ణనాయక్, బొక్క భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, సరికొండ మల్లేశ్, వెంకట్‌రాంరెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, పాండు, అందుగుల సత్యనారాయణ, అమరేందర్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, వినోద్‌చారి, నర్సింహచారి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

మన్సూరాబాద్, ఏప్రిల్ 14: చెల్లిని చూసేందుకంటూ దవాఖానకు వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హస్తినాపురం, భారతీనగర్‌కు చెందిన సురంపల్లి ప్రవీణ్ కూతురు బండారి మౌనికకు ఎనిమిది సంవత్సరాల క్రితం సతీష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. భర్త వేధింపులు తాళలేక తండ్రి వద్దనే ఉంటుంది. బైరామల్‌గూడలోని అవేర్ గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సోదరిని చూసేందుకు ఈనెల 4న మౌనిక ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో వెతికినా జాడ తెలియరాలేదు. సెంథిల్ అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు మౌనిక తండ్రి ప్రవీణ్‌కుమార్ ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మౌనిక(ఫైల్)

గంగా-జమునా తహజీబ్‌కు నిదర్శనం తెలంగాణ

మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

మాజీ హోంమంత్రి మహమూద్ అలీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చావునీ డివిజన్ అధ్యక్షుడు హయత్ హుస్సేన్ హబీబ్

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 14: తెలంగాణ రాష్ట్రం హిందూ-ముస్లింల ఐక్యమత్యానికి ప్రతీక అని, గంగా-జమునా తహజీబ్‌కు నిదర్శనమని మాజీ హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. ఆదివారం చావునీ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు హయత్ హుస్సేన్ హబీబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్-మిలాప్ కార్యక్రమానికి ఆయన ము ఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇఫ్తార్ పార్టీల సంస్కృతిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 1983లో తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇఫ్తార్ పార్టీలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అవకాశవాదులే పార్టీలు మారుతారని, అలాంటి వారితో బీఆర్‌ఎస్ పార్టీకి ఒరిగేది ఏమీ లేదని అన్నారు. నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీలు మారుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి, ఆజం అలీ, లాయక్ అలీ, డివిజన్ అధ్యక్షుడు కారింగల మారుతి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, కామేశ్, రఘునందన్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

రేపు 'ఇతిహాసాల్లో పితామహుల స్థానం- నేటి సమాజంలో వారి ప్రాధాన్యం'పై సదస్సు

సైదాబాద్, ఏప్రిల్ 14: ఐఎస్ సదన్ డివిజన్, లక్ష్మీనగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ (సైదాబాద్-సౌత్‌జోన్) కార్యాలయంలో మంగళవారం ఉదయం 11గంటలకు 'ఇతిహాసాల్లో పితామహుల స్థానం- నేటి సమాజంలో వారి ప్రాధాన్యం' అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నారు. దీనికి మహ సహస్ర అవధాని, టీటీడీ అన్నమాచార్య అళ్వార్ దివ్య ప్రభందం, శ్రీమత్‌భగవత్ గీత ప్రాజెక్ట్ విశ్రాంత సంచాలకులు డాక్టర్ మేడసాని మోహన్‌లు హాజరవుతారని ది సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తెన్నేటి చలపతి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, సభ్యులు సూర్యారావు తెలిపారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇతిహాసాల్లో వయోధికులే నాయకుల యొక్క ప్రాధాన్యతపై డాక్టర్ మేడసాని మోహన్ వివరిస్తారని తెలిపారు. అదే విధంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని సోమవారం ఉదయం వినయ్‌నగర్ కాలనీ లోని శ్రీవిజయ వినాయక ఆలయంలో భగవద్గీతలో రాముడు, సాయంత్రం ఇంద్రప్రస్తకాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో సీతారామ కల్యాణం, సీత-అనసూయలపై ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. అలాగే బుధవారం సాయంత్రం నాయకదేవాలయంలో యుగాలు మారినా మారనిది శ్రీసీతారామ పట్టాభిషేకంపై ప్రవచాన కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు.

రైతు దీక్షను విజయవంతం చేయాలి

మలక్‌పేట, ఏప్రిల్ 14: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సోమవారం నాంపల్లిలో చేపట్టనున్న రైతు దీక్షకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం దిల్‌సుఖ్‌నగర్‌లో ఆయన మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు చేపట్టనున్న ఈ దీక్షకు రైతులు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదని, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500ల బోనస్, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు , రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

గెలిపించండి..

సైదాబాద్, ఏప్రిల్ 14: హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత ఆదివారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని సపోటాబాగ్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మరోసారి మోదీ దేశ ప్రధాని కావాలని, అం దుకోసం ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓట్లువేసి గెలించాలన్నారు.

ఘనంగా సూర్యప్రతాప్‌సింగ్ జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేస్తున్న సూర్యప్రతాప్ సింగ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): శ్రీశక్తి మంత్రపీఠం, శని శక్తిధామ్ వ్యవస్థాపకులు, పీఠాధిపతులు ఠాగూర్ సూర్యప్రతాప్ సింగ్ మహరాజ్ 76వ జన్మదిన వేడుకలు బండ్లగూడ నాగోల్‌లోని శ్రీ కాత్యాయినీ దుర్గాదేవి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూర్యప్రతాప్ మహరాజ్ కాత్యాయినీదేవి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన ఆశిర్వచనాలు తీసుకునేందుకు నగర నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం చిన్నారుల కోరిక మేరకు వారితో కలిసి మహరాజ్ అమ్మవారి సన్నిధిలో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ సూర్యప్రతాప్‌సింగ్ మహరాజ్ మాట్లాడుతూ.. ఎంత పరిజ్ఞానం పెరిగినా, దేశ సంస్కృతీ సంప్రదాయాలను మరవద్దని హితువు పలికారు. తల్లిదండ్రులను పూజించడం, వారి మాట జవదాటకుండా ఉండడం భారతీయ సంప్రదాయమని, దీనికి శ్రీరామ చంద్ర స్వామివారే నిదర్శనమని గుర్తుచేశారు. తల్లిదండ్రుల మాట కోసం శ్రీరాముడు తన భార్యతో కలిసి 14ఏళ్లు వనవాసం చేశారని, అన్నకు తోడుగా లక్ష్మణుడు వెళ్లడం, శ్రీరాముడు తిరిగి వచ్చే వరకు భరతుడు అన్న పాదాలను రాజ సింహాసంపై పెట్టి పూజించడం, ఆ తరువాత రాజ్యాన్ని అన్నకు అప్పచెప్పడం తదితర అంశాలన్నీ ఒక మంచి ఆదర్శ కుటుంబం ఎలా ఉండాలో చెబుతుందన్నారు. ఏ మతాన్ని తీసుకున్నా ఆ మతంలో తల్లిదండ్రులకు మొదటి స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప పీఠాధిపతులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఠాగూర్ సుధీర్ సింగ్, ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ సునీల్ సింగ్, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ శక్తిసింగ్, వారి శిష్యులు రాజు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి..

మన్సూరాబాద్, ఏప్రిల్ 14: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకుని బీజేపీకి ఓటువేసి తనను గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలో ఆదివా రం మార్నింగ్ వాకర్స్‌తో నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి ఆయన హాజరై ..రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కో రారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సా మ రంగారెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, కార్పొరేటర్ నర్సింహారెడ్డి, రాక్‌టౌన్‌కాలనీ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్ , ఏప్రిల్ 14: కేంద్రంలో మళ్లీ వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కొత్తపేట డివిజన్‌లోని అనంతుల అంజిరెడ్డి గార్డెన్స్‌లో, చైతన్యపురి డివిజన్‌లోని న్యూ మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కాలనీ సంక్షేమ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పవన్‌కుమార్, రంగా నర్సింహ గుప్తా, నాయకులు సామ రంగారెడ్డి, రవీందర్ గౌడ్, గీతారెడ్డి, రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు ఓటేయొద్దు'..

ఆర్కేపురం, ఏప్రిల్ 14 : కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తుందని, ఉచితాలకుపోయి ఆ పార్టీకి ఓటు వేయవద్దని సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్ పేర్కొన్నా రు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

CHANGE OF NAME

I, Mohamed Basha S/o. Dasthageer Saheb (Father), Imambi (Mother) Previously Called Mahmad Basha S/o. Dastagir Sab (Father), Imam Bee (Mother) & Mahamed Basha S/o. Dasthageer Sahb R/o. H.No. 7-112/D/142, Orchid Residency Colony, Manchi School Backside, RCI Road, Balapur, Badangpet, RR Dist., T.S. I have changed my Name to MOHAMED BASHA, S/o. DASTHAGEER SAHEB (Father), IMAMBI (Mother) for future purpose.